**P.V.K.N. GOVT.COLLEGE (AUTONOMOUS) CHITTOOR**

**DEPARTMENT OF TELUGU**




CERTIFICATE COURSE

CONDUCTED

BY THE

DEPARTMENT OF TELUGU

ON

**"ఇతిహాసాలు - నైతిక విలువలు "**

**2022-23**

(INSTITUTIONAL PERMISSION)

| RESOURCE PERSONS | DESIGNATION |
|---|---|
| Sri. B. GOPIRYA NAICK | LECTURER IN TELUGU |
| Dr. C. CHENNKESAVULU | LECTURER IN TELUGU |
| Dr. G. DHARMAMOORTHY | LECTURER IN TELUGU |

## PVKN. GOVERNMENT COLLEGE(A), CHITTOOR.

### IQAC -Resolution Copy

The IQAC committee along with Chairperson and Coordinator, convened a meeting on 02-09-2022 and resolved to conduct " Certificate course - **ఇతిహాసాలు" నైతిక విలువలు"**

in the month of October and November – 2022 according to the feasibility of the departments. It is also resolved to submit the details as per the checklist well in advance by the departments who had given their consents.

**Check list:**

1. **IQAC Resolution**
2. **Department wise Resolution**
3. **Course structure and planning**
    a. **Date and timing schedule**
    b. **Course out comes, Syllabus and model question papers**
    c. **Testing procedure**
    d. **Feedback form**
    e. **Model Certificate**
4. **Students' enrolment list**
5. **Attendance register for 30 hours and more (Online/ Offline)**
6. **Audio visual Aids (if available), PPTs, Handouts/ Printed material**
7. **Test(Exam) and Certificate distribution**
8. **Submission of Critical Analysis Report to IQAC**

**Dr G. AnandReddy**

## Department Resolution Copy

## Department of Telugu

As per the circular issued by the IQAC dated 06-09-2022 the department of has conducted a meeting on _Functional Telugu and unanimously resolved to conduct a Certificate course **“ఇతిహాసాలు - నైతిక విలువలు ”** in the month of October and November - 2022 with the duration of a minimum of 30 hours.

### Notice Board

The Department of Telugu is going to conduct a certificate course on **“ఇతిహాసాలు - నైతిక విలువలు ”** from 28-10-2022 with min 30 working hours.

Interested candidates should come and register your names in the department on and before 26-10-2022.

**Signature of In-Charge**

**PVKN. GOVERNMENT COLLEGE(A), CHITTOOR.**

**DEPARTMENT OF TELUGU**

**CERTIFICATE COURSE IN "ఇతిహాసాలు - నైతిక విలువలు "**

**COURSE STRUCTURE AND PLANNING**

## SYLLABUS

**కోర్సు కాల వ్యవధి : 30గంటలు**

**అధ్యాయం 1: భరతుని భాతృభక్తి, శ్రవణ కుమారుడు**

**అధ్యాయం 2: స్నేహధర్మం, భగీరథుడు**

**అధ్యాయం 3: విదురనీతి, దుర్యోధనుని గర్వభంగం**

**అధ్యాయం 4: ధర్మవ్యాధుని వృత్తాంతం,ధ్రువుడు**

**అధ్యాయం 5: మూషిక మార్జాలవృత్తాంతం, కాకి హంస కథ**

ఆధారగ్రంథాలు / వ్యాసాలు:.

1. భారతం ప్రథమ, ద్వితీయ భాగాలు - ఉషశ్రీ
2. నీతి కథామాల – జి. యస్. రామ శాస్త్రి

## TOTAL DURATION: 30 DAYS

| | |
|---|---|
| I Week: | భరతుని భాతృభక్తి, శ్రవణ కుమారుడు |
| II. Week: | స్నేహధర్మం, భగీరథుడు |
| III. Week | విదురనీతి, దుర్యోధనుని గర్వభంగం |
| IV Week: | ధర్మవ్యాధుని వృత్తాంతం,ధ్రువుడు |
| V. Week: | మూషిక మార్జాలవృత్తాంతం, కాకి హంస కథ |

COURSE CODE : **23-TEL-001**

# అభ్యసన ఫలితాలు:

ఈకోర్సువిజయవంతంగాముగించాకవిద్యార్థులుక్రిందిఅభ్యసనఫలితాలనుపొందగలరు.

1. విద్యార్థులు తమ వక్తిత్వ నైపుణ్యాలను మరియు సమాజంలో ఎలా మెలగాలో తెలుసుకుంటాడు

2. విద్యార్థులు కుటుంబం యొక్క విలువలు కుటుంబ సభ్యులతో మెలగవలసిన తీరు, పెద్దలకు ఇవ్వవలసిన మర్యాద, పిల్లపపట్ల ప్రేమ ఆదరణ గూర్చి తెలుసుకుంటాడు.

3. విద్యార్థులు తల్లిదండ్రుల యొక్క విలువ వారి పట్ల ఉండవలసిన భాద్యత గ్రహిస్తాడు. .

4. విద్యార్థులు మంచి కార్యాలు చేసేటప్పుడు కలిగే అవరోధాలు వాటినుండి పట్టుదలతో ఎలా బయటపడాలో నేర్చుకుంటారు.

5.విద్యార్థులు లోకంలోని స్నేహధర్మం గురించి, లోకంలో ఎలా నీతిగా, తెలివిగా పట్టుదలగా ఉండాలో గ్రహిస్తారు.

## మాదిరి ప్రశ్నా పత్రము

**సమయం – 2 గంటలు** **మార్కులు – 50**

**క్రింది అన్ని ప్రశ్నలకు సమాధానాలు రాయండి. ప్రతి సమాధానానికి 2 మార్కులు**

1. భరతుని తల్లి [ ]

A. కౌసల్య B.కైక C. సుమిత్ర D. రోహిణి

2. రాముడు తన ప్రతీకలుగా భరతునికి ఇచ్చినవి [ ]

A. వస్త్రములు B. ఆయుధాలు C. పాదుకలు D. కానుకలు

3. శ్రవణ కుమారుని తల్లిదండ్రులు [ ]

A. అంధులు B. మూగవారు C. కుంటివారు D. చెవిటివారు

4. శ్రవణ కుమారుని పై బాణం వేసినది [ ]

A. జనకుడు B. రాముడు C. రావణుడు D.దశరథుడు

5.రామ సుగ్రీవుల స్నేహం కుదిర్చినది [ ]

A. అంగదుడు B. జాంబవంతుడు C. ఆంజనేయుడు D. నీలుడు

6. సుగ్రీవుడు ఉన్న పర్వతం పేరు [ ]

A. హిమాలయ B. వింధ్య C. ఋష్యమూక D. ఆరావళి

7. సంస్కృతం లో ఆది కావ్యం [ ]

A.రామాయణం B. భారతం C. భాగవతం D. భగవద్గీత

8. ప్రపంచం లోనే పెద్ద ఇతిహాసం [ ]

A.రామాయణం B. భారతం C. భాగవతం D. భగవద్గీత

9. భగీరథుని తాత [ ]

A. సగరుడు B. మాంధాత C. పురురవుడు D. శిబి

10. గంగానది కి మరోపేరు [ ]

A. మందాకిని B. భాగీరథి C. జాహ్నవి D. పైవన్నీ

11.రామాయణం రాసింది [ ]

A. వాల్మీకి B. వ్యాసుడు C. కాళిదాసు D.భవభూతి

12. మహాభారతం రాసింది [ ]

A. వాల్మీకి B. వ్యాసుడు C. కాళిదాసు D.భవభూతి

13. విదుర నీతి ఎవరికి చెప్పబడినది [ ]

A. కర్ణుడు B. భీముడు C. దృతరాష్ట్రుడు D.నకులుడు

14. కౌరవుల రాజధాని [ ]

A. హస్తిన B.కాంపిల్య C. ద్వారక D. గిరివ్రజం

15. దుర్యోధనుడు చేసిన యాత్ర [ ]

A. విహార యాత్ర B. వినోద యాత్ర C. తీర్థ యాత్ర D. ఘోష యాత్ర

16. ధర్మవ్యాధుని వృత్తి [ ]

A.వ్యవసాయం B. పశుపోషణ C. మాంస విక్రయం D. కుమ్మరం

17. ధర్మవ్యాధుని ఊరు [ ]

A. మిథిల B. హస్తిన C. ద్వారక D. విరాట

18. ధర్మవ్యాధుడు ఎవరికి ధర్మబోధ చేశాడు [ ]

A. రఘువు B. దిలీపుడు C. అజుడు D. కౌశికుడు

19. ధృవుని తల్లి [ ]

A. సునీతి B. సురుచి C. సుమతి B. సుందరి

20. ధృవునికి నారాయణ మంత్రోపదేశం చేసినది. [ ]

A. తుంబురుడు B. నారదుడు C. అగస్త్యుడు D. వశిష్టుడు

21. మూషిక మార్జాల కథ ఎందులోనిది [ ]

A.రామాయణం B. భారతం C. భాగవతం D. భగవద్గీత

22. మూషిక మార్జాల కథ ను ధర్మరాజుకు ఎవరు చెప్పారు [ ]

A.భీష్ముడు B. కృష్ణుడు C. రాముడు D. శివుడు

23. కాకి హంస కథ ఎందులోనిది [ ]

A.రామాయణం B. భారతం C. భాగవతం D. భగవద్గీత

24. కాకి హంస కథను శల్యుడు ఎవరికి చెప్పాడు [ ]

A. భీముడు B. కృష్ణుడు C. భీష్ముడు D. కర్ణుడు

25. రామాయణ భారతాలు [ ]

A. పురాణాలు B. ఇతిహాసాలు C. కావ్యాలు D. ప్రబంధాలు

# STUDENTS - LIST

**STUDENT ENROLLMENT LIST :**

| S. no | Student name | Group | signature |
|---|---|---|---|
| 1 | MANEESHA. A | II B.COM CA | A. Maneesha |
| 2 | MAMATHA. A | II B.COM CA | A. Mamatha |
| 3 | MOUNIKA. A | II B.COM CA | A. Mounika |
| 4 | USHARANI. A | II B.COM CA | A. Usharani |
| 5 | BABY. B | II B.COM CA | B. Baby |
| 6 | TEJASREE. B | II B.COM CA | Teejasree. B. |
| 7 | SUDHAKAR. B | II B.COM CA | B. Sudhakar |
| 8 | ANJALI. G | II B.COM CA | G. Anjali |
| 9 | RAMYA. G | II B.COM CA | G. ramya |
| 10 | SRAVANTHI. G | II B.COM CA | G. Sravanthi |
| 11 | SANDHYA. J | II B.COM CA | J. Sandya |
| 12 | SOUNDARYA. K.G | II B.COM CA | K.G. Soundarya |
| 13 | SAHITHI. A | II M.P.Cs | Sahithi. A |
| 14 | SAKUNTHALA. M | II M.P.Cs | M. Sakunthala |
| 15 | DIVYA. S | II M.P.Cs | S. Divya |
| 16 | MOUNIKA.S | II M.P.Cs | S. Mounika |
| 17 | AMARANATH.T | IIMECS | Amarnath. T |
| 18 | DEEPIKA.D.V | II MSCS | D.V. Deepika |
| 19 | ALMIN.S | II MSCS | S. Almin |
| 20 | FAIROJ.S | II M.P.Cs | Fairoj. S |
| 21 | HAFEEJ.S | II MSCS | S. Hafeej |

Lecturer In-Charge
Department of Telugu
P.V.K.N. GOVT. COLLEGE (A)
Chittoor - 517 002. (A.P.)


కోర్సు ప్రారంభం




కోర్సు ముగింపు




# ATTENDANCE REGISTER :



Staff Attendance Register for the Month of October, November, December 2022

| S. No. | Name & Designation | | Signature |
|---|---|---|---|
| 01 | Maneesha. A | II Bcom CA | A.Maneesha |
| 02 | Mamatha. A | " | A.Mamatha |
| 03 | Mounika. A | " | A.Mounika |
| 04 | Ushorani. A | " | A.usha |
| 05 | Baby. B. | " | B.Baby. |
| 06 | Tejasree. B | " | B.Tejasree |
| 07 | Sudhakar. B | " | B.Sudhakar |
| 08 | Anjali. G. | " | G.Anjali |
| 09 | Ramya. G. | " | G.Ramya |
| 10 | Sravanthi. G. | " | G.Sravanthi |
| 11 | Sandhya. J | " | J.Sandhya |
| 12 | Soundarya. K.G. | " | K.G.Soundarya |
| 13 | Sahithi. A | II MPCs | A.sahithi |
| 14 | Sakunthala. M | " | M.Sakunthala |
| 15 | Divya. S. | " | S.Divya |
| 16 | Mounika. S | " | S.Mounika |
| 17 | Amaranath. T | II MECs | T. Amarnath |
| 18 | Deepika. D.V. | II MSCs | D.V. Deepika |
| 19 | Almin. S | " | S.Allmin |
| 20 | Faizoj. S | " | S. Faizoj |
| 21 | Hafeez. S | " | S. Hafeez |


Staff Attendance Register for the Month .............................................. 20
Name & Designation
1 2 3 4 5 6 7 8 9 10 11 12 13 14 15 16 17 18 19 20 21 22 23 24 25 26 27 28 29 30 31
No. of days leave availed
: 28 - 10 - 2022
: 12 - 12 - 2022.
: 21
Lecturer In-Charge
Department of Telugu
P.V.K.N. GOVT. COLLEGE (A)
Chittoor - 517 002. (A.P.)
C. Chennakesavulu
Lecturar in Telugu

**PVKN. GOVERNMENT COLLEGE(A), CHITTOOR.**
**DEPARTMENT OF TELUGU**
**CERTIFICATE COURSE IN "ఇతిహాసాలు - నైతిక విలువలు"**

## ప్రశ్నాపత్రము

**సమయం – 2 గంటలు** **మార్కులు – 50**

క్రింది అన్ని ప్రశ్నలకు సమాధానాలు రాయండి. ప్రతి సమాధానానికి 2 మార్కులు

1. భరతుని తల్లి [ ]

A. కౌసల్య B.కైక C. సుమిత్ర D. రోహిణి

2. రాముడు తన ప్రతీకలుగా భరతునికి ఇచ్చినవి [ ]

A. వస్త్రములు B. ఆయుధాలు C. పాదుకలు D. కానుకలు

3. శ్రవణ కుమారుని తల్లిదండ్రులు [ ]

A. అంధులు B. మూగవారు C. కుంటివారు D. చెవిటివారు

4. శ్రవణ కుమారుని పై బాణం వేసినది [ ]

A. జనకుడు B. రాముడు C. రావణుడు D.దశరథుడు

5.రామ సుగ్రీవుల స్నేహం కుదిర్చినది [ ]

A. అంగదుడు B. జాంబవంతుడు C. ఆంజనేయుడు D. నీలుడు

6. సుగ్రీవుడు ఉన్న పర్వతం పేరు [ ]

A. హిమాలయ B. వింధ్య C. ఋష్యమూక D. ఆరావళి

7. సంస్కృతం లో ఆది కావ్యం [ ]

A.రామాయణం B. భారతం C. భాగవతం D. భగవద్గీత

8. ప్రపంచం లోనే పెద్ద ఇతిహాసం [ ]

A.రామాయణం B. భారతం C. భాగవతం D. భగవద్గీత

9. భగీరథుని తాత [ ]

A. సగరుడు B. మాంధాత C. పురురవుడు D. శిబి

10. గంగానది కి మరోపేరు [ ]

A. మందాకిని B. భాగీరథి C. జాహ్నవి D. పైవన్నీ

11.రామాయణం రాసింది [ ]

A. వాల్మీకి B. వ్యాసుడు C. కాళిదాసు D.భవభూతి

12. మహాభారతం రాసింది [ ]

A. వాల్మీకి B. వ్యాసుడు C. కాళిదాసు D.భవభూతి

13. విదుర నీతి ఎవరికి చెప్పబడినది [ ]

A. కర్ణుడు B. భీముడు C. దృతరాష్ట్రుడు D.నకులుడు

14. కౌరవుల రాజధాని [ ]

A. హస్తిన B.కాంపిల్య C. ద్వారక D. గిరివ్రజం

15. దుర్యోధనుడు చేసిన యాత్ర [ ]

A. విహార యాత్ర B. వినోద యాత్ర C. తీర్థ యాత్ర D. ఘోష యాత్ర

16. ధర్మవ్యాధుని వృత్తి [ ]

A.వ్యవసాయం B. పశుపోషణ C. మాంస విక్రయం D. కుమ్మరం

17. ధర్మవ్యాధుని ఊరు [ ]

A. మిథిల B. హస్తిన C. ద్వారక D. విరాట

18. ధర్మవ్యాధుడు ఎవరికి ధర్మబోధ చేశాడు [ ]

A. రఘువు B. దిలీపుడు C. అజుడు D. కౌశికుడు

19. ధృవుని తల్లి [ ]

A. సునీతి B. సురుచి C. సుమతి B. సుందరి

20. ధృవునికి నారాయణ మంత్రోపదేశం చేసినది. [ ]

A. తుంబురుడు B. నారదుడు C. అగస్త్యుడు D. వశిష్టుడు

21. మూషిక మార్జాల కథ ఎందులోనిది [ ]

A.రామాయణం B. భారతం C. భాగవతం D. భగవద్గీత

22. మూషిక మార్జాల కథ ను ధర్మరాజుకు ఎవరు చెప్పారు [ ]

A.భీష్ముడు B. కృష్ణుడు C. రాముడు D. శివుడు

23. కాకి హంస కథ ఎందులోనిది [ ]

A.రామాయణం B. భారతం C. భాగవతం D. భగవద్గీత

24. కాకి హంస కథను శల్యుడు ఎవరికి చెప్పాడు [ ]

A. భీముడు B. కృష్ణుడు C. భీష్ముడు D. కర్ణుడు

25. రామాయణ భారతాలు [ ]

A. పురాణాలు B. ఇతిహాసాలు C. కావ్యాలు D. ప్రబంధాలు

Key

1.B 2.C 3.A 4.D 5.C

6.C 7.A 8.B 9.A 10.D

11.A 12.B 13.C 14.A 15.D


16.C 17.A 18.D 19.A 20.B

21.B 22.A 23.B 24.D 25.B

# MARKS MEMO

| S. No | Student name | Group | Class | Marks |
|---|---|---|---|---|
| 1 | MANEESHA. A | II B.COM | C.A | 42 |
| 2 | MAMATHA. A | II B.COM | C.A | 38 |
| 3 | MOUNIKA. A | II B.COM | C.A | 48 |
| 4 | USHARANI. A | II B.COM | C.A | 46 |
| 5 | BABY. B | II B.COM | C.A | 32 |
| 6 | TEJASREE. B | II B.COM | C.A | 38 |
| 7 | SUDHAKAR. B | II B.COM | C.A | 46 |
| 8 | ANJALI. G | II B.COM | C.A | 40 |
| 9 | RAMYA. G | II B.COM | C.A | 42 |
| 10 | SRAVANTHI. G | II B.COM | C.A | 34 |
| 11 | SANDHYA. J | II B.COM | C.A | 32 |
| 12 | SOUNDARYA. K.G | II B.COM | C.A | 30 |
| 13 | SAHITHI. A | II B.SC | M.P.CS | 36 |
| 14 | SAKUNTHALA. M | II B.SC | M.P.CS | 38 |
| 15 | DIVYA. S | II B.SC | M.P.CS | 44 |
| 16 | MOUNIKA.S | II B.SC | M.P.CS | 46 |
| 17 | AMARANATH.T | II B.SC | MECS | 40 |
| 18 | DEEPIKA.D.V | II B.SC | M.S.CS | 42 |
| 19 | ALMIN.S | II B.SC | M.S.CS | 32 |
| 20 | FAIROJ.S | II B.SC | M.P.CS | 36 |
| 21 | HAFEEJ.S | II B.SC | M.S.CS | 40 |

# MODEL CERTIFICATE



PVKN GOVT. COLLEGE(A)CHITTOOR

DEPARTMENT OF TELUGU

CERTIFICATE COURSE ON

"ఇతిహాసాలు - నైతిక విలువలు (MORAL VALUES IN ETHICS) "

This is to certify that **K.G.SOUNDARYA** Group **III B.COM.,(CA)** has successfully completed -Certificate Course "ఇతిహాసాలు - నైతిక విలువలు (MORAL VALUES IN ETHICS) " on for the period from 29-10-2022 to 15-12-2022.

**Dr C.CHENNAKESAVILU**
**Course Coordinator**

**Dr G Ananda Reddy**
**Principal**

# FEEDBACK

## “A Certificate Course in “ఇతిహాసాలు - నైతిక విలువలు ”

FEEDBACK FORM - “ఇతిహాసాలు - నైతిక విలువలు ”

| S.No | Name of the Student | Were Objective of the course clear Yes/No | The course contents metyour expectation Yes/No | The level of the course was- Good/ NotGood | The course exposed you to new knowledged and practice Agree /Not Agree | Willyou recommend this course to your next batch Yes/No | Sign |
|---|---|---|---|---|---|---|---|
| 1 | MANEESHA. A | yes | yes | Good | Agree | yes | A. Maneesha |
| 2 | MAMATHA. A | yes | yes | Not Good | Not Agree | yes | A. Mamatha |
| 3 | MOUNIKA. A | yes | yes | Good | Agree | yes | A. Mounika |
| 4 | USHARANI. A | yes | yes | Not Good | Agree | yes | A. UshaRani |
| 5 | BABY. B | yes | NO | Good | Not Agree | yes | B. Baby |
| 6 | TEJASREE. B | yes | yes | Good | Agree | yes | B. Tejasree |
| 7 | SUDHAKAR. B | yes | yes | Good | Agree | yes | B. Sudhakar |
| 8 | ANJALI. G | yes | yes | Good | Agree | yes | G. Anjali |
| 9 | RAMYA. G | yes | NO | Not Good | Not Agree | yes | G. Ramya |
| 10 | SRAVANTHI. G | yes | yes | Good | Agree | yes | G. Sravanthi |
| 11 | SANDHYA. J | yes | yes | Not Good | Agree | No | J. Sandhya |
| 12 | SOUNDARYA. K.G | yes | yes | Good | Agree | yes | K.G. Soundarya |
| 13 | SAHITHI. A | yes | NO | Not Good | Agree | yes | A. Sahithi |
| 14 | SAKUNTHALA. M | yes | yes | Good | Agree | yes | M. Sakunthala |
| 15 | DIVYA. S | NO | yes | Good | Agree | yes | S. Divya |
| 16 | MOUNIKA.S | yes | yes | Good | Not Agree | yes | S. Mounika |
| 17 | AMARANATH.T | yes | NO | Not Good | Agree | yes | T. Amaranath |
| 18 | DEEPIKA.D.V | yes | yes | Good | Agree | yes | D.V. Deepika |
| 19 | ALMIN.S | yes | yes | Good | Agree | yes | S. Almin |
| 20 | FAIROJ.S | yes | NO | Good | Agree | yes | S. Fairoj |
| 21 | HAFEEJ.S | yes | NO | Good | Not Agree | yes | S. Hafeej |

Lecturer in-Charge
Department of Telugu
P.V.K.N. GOVT. COLLEGE (A)
Chittoor - 517 002. (A.P.)

## SUBMISSION OF CRITICAL ANALYSIS REPORT TO IQAC

**Critical Analysis Report :**

The Department of Telugu has been conducted a certificate course (Institutional Permission) on "A Certificate Course in - **ఇతిహాసాలు" నైతిక విలువలు"** from 29-10-2022 to 15-12-2022 with the minimum duration of 30 hours. According to the IQAC and Principals instruction the course have been started the feasibility and convenient of the hours for this academic year. The total students 21 were registered for this course and completed as per the schedule. The objective of the course was fulfilled by acquiring of **moral values** in Telugy Literature.

**Outcomes of the Course :**

1. Students can able to understand the moral Values in Telugu Literature
2. Students can able to maintain values in the society.
3. Students can able to inspire to the others.
4. Students can able to motivate the others .
5. Students can able to solve the problems with the help of their getting moral values

Hence, the certificate course is very useful to Students easily understand and follow moral values through Telugu Literature . The feedback from students were collected and analysed. All the students from showed interest to do such type of Certificate course and to continue it for further years also.

**Dr.C.Chennakesavulu**
**course co-ordinator**

**Dr G. Ananda Reddy**
**Principal**

# భరతుని భ్రాతృభక్తి

రామలక్ష్మణుల తోడపుట్టిన వాళ్లే భరత శతృఘ్నులు. మొత్తం నలుగురు అన్నదమ్ములు. మూడవ వాడే భరతుడు. దశరథ మహారాజుకూ కైకేయికీ పుట్టిన సంతానమే భరతుడు. రామలక్ష్మణుల్లానే భరత శతృఘ్నులు కలిసిమెలసి ఉండేవారు. జనకుడు సీతాదేవిని శ్రీరామునికిచ్చి వివాహం చేసినప్పుడే జనకుని సోదరుడు తన కుమార్తె మాండవిని భరతునికిచ్చి వివాహం చేశాడు. ఆ తర్వాత భరత శతృఘ్నులు మేనమామ ఇంటికి వెళ్లిపోయారు. దశరథ మహారాజు పెద్దకొడుకు శ్రీరామునికి యువరాజ్య పట్టాభిషేకం జరపాలని నిశ్చయించే సమయానికి భరతుడు లేడు. అయితే కైకేయి తన కొడుకు భరతునికి పట్టాభిషేకం జరిపించాలని పట్టుపట్టింది. అలాగే రాముడు అరణ్యవాసం చేయాలని కోరింది. కైకేయి కోరిన కోరికకు ఇచ్చిన మాటను నెరవేర్చక తప్పని స్థితిలో దశరథుడు తలవంచాడు. పితృవాక్య పరిపాలకుడై అండవులకేగాడు రాముడు.దుఃఖంతో ప్రాణాలొదిలిన దశరథుని మరణ వార్త విని భరత శతృఘ్నులు ఇంటికి వచ్చారు. భరతుడు తన పట్టాభిషేకానికి సంతోషపడలేదు. తండ్రి దశరథుని మరణానికీ రాముడు అరణ్య వాసానికీ తల్లి కైకేయినే నిందించాడు. తండ్రికి దహన సంస్కారాలు చేసి, అన్న రామయ్యని వెదుకులాడుతూ వెళ్లాడు భరతుడు. భరతుడు గంగానదిని సమీపించే సరికి గుహుడు చూశాడు. శ్రీరామునితో యుద్ధానికే భరతుడు వెళుతున్నాడని అనుకున్నాడు. దాంతో నదిని దాటనీయనని అన్నాడు. శ్రీరాముని తిరిగి అయోధ్యకు తీసుకెళ్లాడానికే వచ్చానని చెప్పడంతో దారి విడిచాడు. చిత్రకూటము దగ్గర రాముణ్ణి చూసిన భరతుడు దుఃఖంతో అన్నయ్యను పట్టుకుని ఏడ్చి – పాదాల మీద పడి – తిరిగి రాజ్యానికొచ్చి ఏలుకొమ్మని కోరాడు. తండ్రి మాట నెరవేర్చక తప్పదన్న రాముడు భరతునినే రాజ్యాన్ని పరిపాలించమని చెబుతాడు. రాముని పాదుకలు తెచ్చి సింహాసనం మీద పెట్టి రాముడు లేకపోయినా ఉన్నట్టే భావించాడు భరతుడు. రావణుని యుద్ధంలో గెలిచి అయోధ్యకు తిరిగి వచ్చిన రామునికి ఎదురువెళ్లి స్వాగతం పలికాడు భరతుడు. రాజ్యాన్ని కూడా తిరిగి అప్పగించాడు. రాజ్య భారాన్ని వదిలించుకోవడం ద్వారా మనసులో భారాన్ని దించుకున్నాడు! భరతునికి ఇద్దరు కొడుకులు. దక్షుడు, పుష్కలుడు. కొడుకులతో కలిసి భరతుడు రాముని ఆజ్ఞతో గార్గ్యుని వెంట గీకయరాజు మద్దతుగా వెళ్లాడు. గంధర్వ శైలూష పుత్రులను సంహరించి కొడుకులకు పుట్టముగట్టి తిరిగి అయోధ్యకు వచ్చేశాడు భరతుడు. లక్ష్మణుని మరణానంతరం రామునితో ఉండి చివరకు సరయూ నదికి వెళ్లి తనువు చాలించాడు భరతుడు. విష్ణుమూర్తి శంకు చక్రాలే భరత శతృఘ్నులని పెద్దలు చెబుతారు.

## శ్రవణ కుమారుని కథ

అనగనగా ఎప్పుడో రామాయణకాలంలో, పేర్లు తెలీని ముని దంపతులు ఒకరు నివసిస్తూ ఉండేవాళ్ళు, ఓ అడవిలో. వయసు మీద పడుతున్నా వాళ్లకు సంతానం మాత్రం కలగలేదు. ఇద్దరూ చాలా చాలా తపస్సు చేసాక, చివరికి వాళ్ళ కోరిక ఫలించింది. వాళ్లకో చక్కని కొడుకు పుట్టాడు.అతనికి 'శ్రవణుడు' అని పేరు పెట్టారు వాళ్ళు. లేకలేక పుట్టిన కొడుకు గదా, అందుకని వాడిని అల్లారు ముద్దుగా పెంచారు. రకరకాల విద్యలు, మంచి సంగతులు నేర్పారు.అయితే, శ్రవణుడికి పదహారేళ్ళు వచ్చేసరికి, వాడి అమ్మానాన్నలిద్దరూ పూర్తిగా ముసలి వాళ్లయిపోయారు. నడక తగ్గింది; బలం తగ్గింది; వాళ్ల కంటి చూపు కూడా క్రమంగా మందగించింది. చూస్తూ చూస్తూండగానే వాళ్ళు గ్రుడ్డివాళ్లయిపోయారు. ఇప్పుడు ఆ తల్లితండ్రులకు అన్నీ శ్రవణుడే. వాళ్ళు ఎక్కడికి వెళ్ళాలన్నా శ్రవణుడు ఉండాలి. ఏం కావాలన్నా అన్నీ శ్రవణుడే తెచ్చి అందించాలి.శ్రవణుడు చాలా మంచివాడు. ముసలి తల్లిదండ్రుల అవస్థను అర్థం చేసుకున్నవాడు. కంటికి రెప్పలాగా చూసుకునేవాడు వాళ్లను.అయితే ఒక రోజున శ్రవణుడి తల్లిదండ్రులకు ఒక కోరిక కలిగింది- "కాశీకి పోవాలి; గంగలో స్నానం చేయాలి; వీలైతే అక్కడే ఉండిపోవాలి" అని. ఆ రోజుల్లో కాశీకి వెళ్ళటం అనేది చాలా పెద్ద పని. రవాణా సౌకర్యాలు ఏవీ ఉండేవి కావు; దారి కఠినంగా ఉండేది; అనేక అడవులు, నదులు దాటుకొని పోవాల్సి వచ్చేది. వాళ్ళా ముసలివాళ్ళు- నడవలేరు; పైగా చూపుకూడా లేని వాళ్ళు. వాళ్ళను కాశీకి చేర్చటం అనేది శ్రవణుడికి ఏమంత సులభం కాదు. అయినా శ్రవణుడు వాళ్ల మాటను కాదనలేదు. ఎలాగైనా సరే, వాళ్ల కోరికను తీర్చాలనుకున్నాడు.కావడిని ఒకదాన్ని తయారు చేసుకున్నాడు. కావడి అంటే తెలుసుగా, ఐదారు అడుగుల పొడవున్న గట్టి వెదురు బొంగు ఒకదాన్ని తీసుకొని, దానికి రెండువైపులా తాళ్లతో తక్కెడలు కట్టుకోవాలి. ఆ తక్కెడల్లో బరువులు పెట్టుకుంటే, కావడి కట్టెను భుజానికెత్తుకొని నడవచ్చు. శ్రవణుడు అట్లాంటి కావడిలో అమ్మానాన్నలను చెరొకవైపునా కూర్చోబెట్టుకొని, కావడిని మోసుకొని, కాలినడకన ప్రయాణం సాగించాడు. ఎండను, వానను, శ్రమను, అలసటను దేన్నీ లెక్కచేయలేదు- 'అమ్మానాన్నల కోరికను నెరవేర్చాలి' అన్నదొక్కటే అతని సంకల్పం. అట్లా బయలుదేరి కొండలు, నదులు, వాగులు, వంకలు దాటుకుంటూ పోయి మెల్లగా అయోధ్యా రాజ్యపు సరిహద్దుల్లో ఉన్న అడవి ఒకదానిలోకి ప్రవేశించాడు.మధ్యాహ్నం అయ్యింది. శ్రవణుడి తల్లిదండ్రులకు బాగా దాహం అయ్యింది- "ఎక్కడైనా మంచినీళ్ళు దొరుకుతాయేమో చూడు నాయనా" అన్నారు వాళ్లు. సరేనని వాళ్లను ఎత్తుకొస్తున్న కావడిని క్రిందికి దించి, సొరకాయ బుర్రను చేతపట్టుకొని, నీళ్ళకోసం వెతుకుతూ బయలుదేరాడు శ్రవణుడు. దగ్గర్లోనే ఒక సరస్సు కనబడింది. సరస్సులో నీళ్లు నిశ్చలంగా, తేటగా ఉన్నాయి. శ్రవణుడు క్రిందికి వంగి కూర్చొని, సొరకాయ బుర్రలోకి నీళ్ళు నింపుకోసాగాడు. నీళ్ళు లోపలికి పోతుంటే సొరకాయ బుర్ర

'బుడబుడ'మని శబ్దం చేస్తున్నది.సరిగ్గా అదే సమయానికి వేటాడుతూ అటువైపుగా వచ్చాడు, అయోధ్య రాజు- దశరథుడు. దశరథుడు అప్పటికి ఇంకా కుర్రవాడు. 'శబ్ద భేది' అనే విద్యను సాధన చేస్తున్నాడు. లక్ష్యాన్ని చూడకనే, అటువైపునుండి వస్తున్న శబ్దాన్ని బట్టి బాణం వదలటం, లక్ష్యాన్ని ఛేదించటం- దీన్ని 'శబ్దభేది' అనేవాళ్ళు. దశరథుడికి శ్రవణుడు కనిపించలేదుగానీ, బుడబుడమని శబ్దం వినబడింది. 'జంతువేదో నీళ్ళు త్రాగుతున్నది' అనుకున్నాడు రాజు. అటువైపుగా గురి పెట్టి బాణం వదిలాడు. బాణం నేరుగా వెళ్ళి శ్రవణుడి గుండెకు గుచ్చుకున్నది! 'హా!' అని అరిచి క్రింద పడిపోయాడు ఆ పిల్లవాడు! శ్రవణుడిది పెద్ద మనసు. తన ప్రాణాలు పోతున్నాయని అతనికి అర్థమైంది. 'తను చనిపోతే పర్లేదు- కానీ తన తల్లిదండ్రుల గతి?! వాళ్ళు ముసలివాళ్ళు, పైగా చూపు లేని వాళ్ళు. తను లేకపోతే వాళ్లకు ఎవరు దిక్కు?' ఆ ఆలోచనతోటే అతని కళ్ళు మసకబారాయి.

అరుపును వినగానే దశరథుడి గుండెలు గుభేలుమన్నాయి. గబగబా పరుగెత్తుకొ-చ్చాడు. క్రిందపడి కొట్టుకుంటున్న శ్రవణుడిని చూసి కళ్ళనీళ్ళు పెట్టుకున్నాడు. సిగ్గుతోటీ, బాధతోటీ కుంచించుకు పోయాడు. శ్రవణుడిని ఒడిలోకి ఎత్తుకొని ప్రథమ చికిత్స చేసేందుకు ప్రయత్నించాడు. "నన్ను క్షమించు- శబ్దం విని ఇదేదో జంతువనుకున్నాను" అని మళ్ళీ మళ్ళీ వేడుకున్నాడు. ప్రాణాలు పోతున్నా, శ్రవణుడు దశరథుడిని ఊరడించాడు తప్ప అతని మీద కోపగించుకోలేదు. "మా అమ్మా నాన్నలు గుడ్డివాళ్ళు; ముసలివాళ్లు. పూర్తిగా నా మీదనే ఆధారపడి జీవిస్తున్నారు. ఇప్పుడు వాళ్ళకు దాహం వేస్తున్నది. వాళ్ళకోసమని నీళ్ళు తీసుకెళ్తుంటే ఇలా అయ్యింది. ఇంక నా ప్రాణాలు నిల్చేట్లు లేవు. అదేమంత ముఖ్యం కాదు గానీ, ఇక మీద వాళ్ళు ఎలా బ్రతుకుతారో అనే, చింత వేస్తున్నది" అన్నాడు శ్రవణుడు."నీ తల్లి దండ్రుల సంగతి మరచిపో, వాళ్ల బాధ్యత నాది. ముందు నీ గాయం మాన్పటం గురించి చూస్తాను" అన్నాడు దశరథుడు.శ్రవణుడు ఒప్పుకోలేదు. నీరసంగా నవ్వి, "లాభం లేదు. నా ప్రాణాలు ఇంకో రెండు క్షణాలలో పోతున్నాయి. మీరు చేయగలిగింది ఒక్కటే- మీరు వదిలిన బాణపు ములుకు గుచ్చుకొని చాలా నొప్పిగా ఉంది. కాస్త ఆ బాణాన్ని లాగేశారంటే నా వేదన ఉపశమిస్తుంది. నేను ఇంకొంచెం సుఖంగా మరణిస్తాను. ఆలస్యం చేయకండి. ఆ వెంటనే ఈ సొరకాయ బుర్రలో నీళ్ళు తీసుకెళ్ళి మా అమ్మానాన్నల దాహం తీర్చండి. పాపం వాళ్ళు నాకోసం ఎదురు చూస్తుంటారు- వాళ్లకు నా మరణ వార్త తెలియజేయండి. ఆ తర్వాత విధిని అనుసరించి ఏమైనా చేయచ్చు" అన్నాడు. దశరథుడు బాణాన్ని బయటికి లాగిన వెంటనే శ్రవణుడు చనిపోయాడు.

దశరథ మహారాజు తల వాల్చుకొని కన్నీరుమున్నీరుగా ఏడ్చాడు. ఆపైన ఒక నిశ్చయానికి వచ్చి, శ్రవణుడి శరీరాన్ని అక్కడే విడిచి, సొరకాయ బుర్ర చేత పట్టుకొని శ్రవణుడి అమ్మానాన్నల దగ్గరికి వెళ్ళాడు.

అడుగుల శబ్దం వినగానే "నాయనా, శ్రవణా! ఇంత ఆలస్యం అయ్యిందేమిరా?" అడిగాడు శ్రవణుడి తండ్రి. "ఇవి మా శ్రవణుడి అడుగులు కావు. ఎవరది? ఎవరు నువ్వు?-" అడిగింది శ్రవణుడి తల్లి, అడుగుల్ని బట్టే అపరిచితుడిని గుర్తుపడుతూ."నమస్కారం తల్లీ, నా పేరు దశరథుడు. మీకు ఈ నీళ్ళు ఇమ్మని పంపాడు మీ అబ్బాయి" అన్నాడు దశరథుడు సిగ్గుగా."వాడేడి? వాడికేమైంది? వాడెందుకు రాలేదు?" అడిగింది తల్లి, అనుమానంగా.దశరథుడు మారు చెప్పకుండా సొరకాయ బుర్రను అందించబోయాడు. వాళ్లు దాన్ని అందుకోనేలేదు."మావాడు రావాలి. వాడికేదో అయ్యింది. లేకపోతే ఇంత సేపు మమ్మల్ని విడిచి ఏనాడూ పోలేదు వాడు. నిజం చెప్పు. నువ్వే ఏదో చేశావు వాడిని. కదూ? ఏం చేశావు చెప్పు!" కోపంతో ఊగిపోయాడు శ్రవణుడి తండ్రి.ఇక చేసేది లేక, జరిగిందంతా వివరించాడు దశరథుడు.శ్రవణుడి తల్లిదండ్రులు విపరీతంగా ఏడ్చారు. "అమాయకుడైన మా కుమారుడిని మానుండి దూరం చేసిన ఈ పాపం ఊరికే పోదు. రాజా! నువ్వు కూడా మాలాగానే పుత్ర శోకంతో మరణిస్తావు. నీ కొడుకు నీ నుండి దూరం అవుతుంటే, ఆ దు:ఖాన్ని భరించలేక నీ గుండె ఆగిపోతుంది. పుత్రశోకం ఎలా ఉంటుందో అప్పుడు కానీ నీకు అర్థం కాదు" అని శపించారు.

దశరథుడు ఎన్ని రకాలుగా ఊరడించాలని ప్రయత్నించినా శాంతించలేదు వాళ్ళు. కొద్ది సేపట్లోనే వాళ్ళిద్దరూ కూడా గుండెలు పగిలి చనిపోయారు!తెలిసి చేసినా, తెలియక చేసినా- తప్పు తప్పే! దాని ఫలితాలను మనం అనుభవించక తప్పదు. తన తప్పును గుర్తించిన దశరథుడు శ్రవణుడికీ, అతని తల్లిదండ్రులకూ విధి పూర్వకంగా అంతిమ సంస్కారాలు నిర్వహించి, బరువెక్కిన హృదయంతో రాజధానికి చేరుకున్నాడు.

## స్నేహధర్మం

కబంధునికి శాప విమోచనం కలిగించిన రామలక్ష్మణులతో రామచంద్రతండ్రి సీతామాత అన్వేషణలో సుగ్రీవుని సహాయం మీకు తప్పక అవసరం అవుతుంది. కావున మీరు సుగ్రీవునితో మైత్రి చేయవలసిందిగా కోరుతున్నాను. సుగ్రీవ మైత్రి మీకు విజయాన్ని చేకూరుస్తుంది అని చెప్తాడు. కబంధుని మాటలు విన్న శ్రీరామడు సుగ్రీవుని కనుగొనే ప్రయత్నంలో శబరికి శాపవిమోచనం కలిగించి అడవిలో ప్రయాణిస్తూ సుందరమైన పంపా సరస్సు చేరారు. అక్కడ కొంత విశ్రాంతి తీసుకున్నారు. సరసు ప్రక్కనే ఋష్యమూక పర్వతం ఉన్నది. ఆ పర్వతం పైన సుగ్రీవుడు అనే వానర రాజు తన మంత్రులు సామంతులులతోనివసిస్తున్నాడు.

వాలి సుగ్రీవులు అన్నదమ్ములు ఇద్దరు గొప్ప వానరవీరులు. వాలి మహావీరుడు ఆయన కిష్కింధకు రాజు, వాలి భార్య తార, సుగ్రీవుని భార్య రుమ. ఈ అన్నదమ్ములు ఇద్దరికీ వైరం ఏర్పడింది. బలవంతుడైన వాలి

సుగ్రీవుని కొట్టి కిష్కింద నుంచి వెళ్లగొట్టి అతని భార్యను కూడా చెరబట్టాడు. సోదరుని చర్యలు చూసిన సుగ్రీవుడు చేసేదేమీలేక ఋష్యమూక పర్వతంపై తన పరివారంతో నివసిస్తున్నాడు. సుగ్రీవుని మంత్రి ఆంజనేయుడు బ్రాహ్మణ వేషంలో రామలక్ష్మణులను కలిశాడు. విషయం తెలుసుకున్న హనుమంతుడు తన నిజరూపం ధరించి రామలక్ష్మణులకు నమస్కరించి తన గురించి తమ రాజు సుగ్రీవుని గురించి తెలియజేశాడు.

అందుకు రామలక్ష్మణులు ఎంతో సంతోషించారు. సుగ్రీవునితో స్నేహం చేయాలని రామలక్ష్మణులు ఆంజనేయుని కోరారు. అప్పుడు ఆంజనేయుడు రామలక్ష్మణులను ఋష్యమూక పర్వతం పైన ఉన్న సుగ్రీవుని వద్దకు తీసుకొని పోయాడు. రాముడు, సుగ్రీవుడు ఒకరి విషయం ఒకరు చెప్పుకున్నారు. ఇద్దరూ భార్యలను పోగొట్టుకున్న వారే! ఇద్దరూ రాజ్యం లేని రాజులే! ఒకరికొకరు సహకరించుటకు ఒప్పుకున్నారు.' కిష్కింధకు సుగ్రీవుని రాజును చేస్తానని మాట ఇచ్చాడు రాముడు. సీత జాడ వెతికి తెలియజేస్తాను' అని మాట ఇచ్చాడు సుగ్రీవుడు. ఆ విధంగా రామలక్ష్మణులకు సుగ్రీవునితో మైత్రి కుదిరింది. ఆనాటి నుండి రామలక్ష్మణులు ఋష్యమూక పర్వతంపైనే ఉండిపోయారు.

## భగీరధుడు

భగీరధుడు గంగను భువికి తీసుకు వచ్చిన మహాముని. హిందూ సాహిత్యంలో ఇక్ష్వాకు రాజవంశానికి చెందిన పురాణ రాజు. హిందూ నది దేవత గంగాగా వ్యక్తీకరించబడిన పవిత్రమైన గంగానదిని స్వర్గం నుండి భూమిపైకి తపస్సు చేయడం ద్వారా తీసుకువచ్చిన పురాణానికి అతను బాగా పేరు పొందాడు. సగరుడు, అతని కొడుకు అసమంజసుడూ తపసు చేసినా ప్రయోజనం లేకపోయింది. సూర్యవంశపు రాజైన సగరునకు కేశిని, సుమతి అను ఇద్దరు భార్యలు. కేశినికి అసమంజసుడను ఒక కుమారుడు, సుమతికి 60 వేల మంది కుమారులు కలిగారు.

భగీరథుని ముత్తాత అయిన సగర రాజు ఒకసారి అశ్వమేధ యాగం చేస్తాడు. అయితే ఆ యాగం అశ్వాన్ని ఇంద్రుడు దొంగిలించి, పాతాళంలో కపిల మహర్షి తపస్సు చేస్తున్న ప్రదేశంలో దేవత జంతువును నిర్బంధిస్తాడు. సగరుని 60,000 మంది కుమారులు పాతాళంలో నిర్బందించి ఉన్న గుర్రాన్ని కనుగొంటారు, అప్పుడు వారు తమ బొంగురు శబ్దాలతో కపిలమహర్షిని కలవరపరుస్తారు. కోపోద్రిక్తుడైన కపిలమహర్షిని సగరుని 60,000 మంది కుమారులు, ఋషి అగ్ని నేత్రాలచే బూడిదగా మారతారు.వారికి ఉత్తమగతులు లభించాలంటే దివిజ గంగను పాతాళానికి తేవలసి ఉంది. అది పొందేవరకు సగరుని కుమారుల అంత్యక్రియలను నిర్వహించే బాధ్యత తరతరాలుగా సంక్రమించింది.

భగీరథుడు అయోధ్య సింహాసనాన్ని అధిరోహించిన తరువాత, తన తాతలకు ఉత్తమ గతులు ప్రాప్తించాలని, గంగా దేవిని ప్రార్థించడానికి హిమాలయాల్లో తపస్సు చేస్తాడు. భగీరథుడు దీక్షకు గంగాదేవి ప్రత్యక్షమై, స్వర్గం నుండి భూమికి దిగితే, తన దూకుడు శక్తిని నిలబెట్టుకోవడం కష్టమని, దానిని తట్టుకోవాలంటే జడలుకట్టిన జుట్టు, నీల కంఠం ఉన్న శివుడు మాత్రమే దానికి నిలబడశక్తి ఉందని, అందువలన శివుని అనుగ్రహం పొందమని గంగ భగీరథుడికి చెప్పింది.

భగీరథుడు శివునికోసం తపసు చేశాడు. అనుగ్రహించిన శివుడు దిజ గంగను భువికి రాగానే తన తలపైమోపి, జటాజూటంలో బంధించాడు. భగీరథుని ప్రార్ధనతో ఒక పాయను నేలపైకి వదిలాడు. భగీరథుని వెంట గంగ పరుగులు తీస్తూ సాగింది. దారిలో జహ్నుముని ఆశ్రమాన్ని ముంచెత్తి, "జాహ్నవి" అయ్యింది. ఆపై సాగరంలో ప్రవేశించి, పాతాళానికి చేరి, సగరుని పుత్రులకు ఉత్తమ గతులను కలుగజేసింది.

## దుర్యోధనుని గర్వభంగం

దుర్యోధనుడు అసూయకు మారుపేరు. అతడు పాండవులపై అకారణ శతృత్వాన్ని పెంచుకున్నాడు. ముందుగా భీముని బలము అతనికి భయాన్ని కలిగించింది. అతణ్ణి ఎలాగైనా తుదముట్టించాలనుకున్నాడు. భీముని ఒకసారి లతలతో కట్టి నదిలో పారవేయించాడు, ఒకసారి సారధిచే విష్నాగులతో కాటు వేయించాడు, మరి ఒకసారి విషాన్నాన్ని తినిపించాడు. భీముడు వీటన్నిటిని అధిగమించి అధిక బలాన్ని సంపాదించాడు. అలా అంతఃపుర కుట్రలకు చిన్నతనంలోనే పాల్పడ్డాడు.

అర్జునునికి ప్రతిగా తన పక్షంలో ధనుర్విద్యాయోధుడు ఉండాలని దుర్యోధనుడు భావించాడు. యుద్ధ విద్యా ప్రదర్శన సమయంలో ప్రతిగా తనకు బలం చేకూర్చుకొనే విధంగా కర్ణునికి అంగ రాజ్యం ఇచ్చి అతడి మైత్రిని సంపాదించుకున్నాడు. ధర్మరాజుకి పెరుగుతున్న ప్రజాదరణ చూసి సహించలేక తండ్రిని ఒప్పించి వారణావతానికి పాండవులను పంపించి, వారిని అక్కడే హతమార్చాలని పథకం వేసాడు. శకునితో కుట్ర జరిపి పాండవులను వారణావతములో లక్క ఇంట్లో ఉంచి వారిని దహించివేయాలని పథకం వేశాడు. కానీ విదురుని సహాయంతో వారు తప్పించుకున్నారు.

ద్రౌపది స్వయంవర సమయంలో హాజరైన రాజులలో దుర్యోధనుడు ఒకడు. ద్రౌపది అర్జునుని వరించినందుకు కోపించి ద్రుపదునితో యుద్ధానికి దిగి భీమార్జునుల చేతిలో పరాజితుడై వెనుదిరిగాడు. ద్రుపదుని ఆశ్రయంలో ఉన్న పాండవుల మధ్య పొరపొచ్చాలు సృష్టించి పాండవులను తుదముట్టించాలని తలపెట్టి, కర్ణుని సలహాతో వారిని తిరిగి హస్తినకు రప్పించాడు. భీష్ముని సలహా, కృష్ణుని ప్రోద్బలంతో రాజ్యవిభజన జరిగింది. ఖాండవ ప్రస్థాన్ని ఇంద్రప్రస్థంగా మార్చుకుని కృష్ణుని సహాయ సలహాలతో రాజ్యవిస్తరణచేసుకొన్న పాండవుల

వైభవాన్ని చూసి ఓర్వలేక పోయాడు. మేనమామ శకుని కుతంత్రంతో పాండవులను మాయాజూదంలో ఓడించి వారిని అవమానించాడు. ద్రౌపదిని నిండు సభకు పిలిపించి ఆమె వస్త్రాపహరణానికి ప్రయత్నించాడు.

ధృతరాష్ట్రుని నుండి పాండవులు తమ రాజ్యాన్ని తిరిగి వరంగా పొందారు. ఆ రాజ్యాన్ని తిరిగి మాయాజూదంలో అపహరించి వారిని అరణ్యవాసానికి, తరువాత అజ్ఞాతవాసానికి పంపి వారిని కష్టాలకు గురిచేసాడు. మైత్రేయుని హితవచనాలను అలక్ష్యం చేసినందుకు భీముని చేతిలో తొడ పగుల కలదని అతడి శాపానికి గురయ్యాడు. దుర్యోధనుని మరణం భీముని చేతిలో ఉన్నదన్న విషయం దానితో మరింత బలపడింది. సంజయుని ద్వారా కిమ్మీరుని వధ వృత్తాంతం విని, భీముని పరాక్రమానికి వెరచి, అరణ్యవాస సమయంలో పాండవుల మీదకు దండయాత్రకు వెళ్ళాలన్న ప్రయత్నాన్ని కొంతకాలం విరమించుకున్నాడు. పాండవులను పరిహసించి అవమాన పరచాలన్న దురుద్దేశంతో వచ్చి గంధర్వరాజు చిత్రసేనుని చేతిలో సకుంటుంబంగా బందీ అయ్యాడు. తుదకు ధర్మరాజు సౌజన్యంతో, భీముడి పరాక్రమంతో ఆ గంధర్వుని నుండి విడుదల పొందాడు. ధర్మరాజు సౌజన్యాన్ని కూడా అవమానంగా ఎంచి ఆత్మహత్య తలపెట్టాడు. కానీ, రాక్షసుల సలహానునుసరించి ఆత్మహత్యను విరమించుకున్నాడు.

అజ్ఞాతవాసంలో ఉన్న పాండవులను కనిపెట్టి వారిని తిరిగి అరణ్యవాసానికి పంపాలన్న దురుద్దేశంతో విరాటరాజ్యం పై దండెత్తి అర్జునిని చేతిలో ఘోరపరాజయాన్ని చవిచూశాడు. యుద్ధకాలంలో సంధికి వ్యతిరేకంగా వ్యవహరించి యుద్ధానికి కాలుదువ్వాడు. దురహంకారంతో కృష్ణుని సహాయాన్ని వదులుకుని దైవబలాన్ని జారవిడుచుకున్నాడు. మాయోపాయంతో శల్యుని తనవైపు యుద్ధం చేసేలా చేసుకున్నాడు. తద్వారా కర్ణుని పరాజయానికి పరోక్షంగా కారణమైనాడు. పద్మవ్యూహంలో ఒంటరిగా చిక్కిన అభిమన్యుని అధర్మ మరణానికి కారకుల్లో ఒకడైనాడు. యుద్ధాంతంలో మరణభయంతో సరస్సులో జలస్తంభన చేసిన దుర్యోధనుడు భీముని చేతిలో నిస్సహాయంగా మరణించాడు.ఈ విధంగా కౌరవకుల నాశనానికి దుర్యోధనుడు కారణమయ్యాడు.

## ధర్మవ్యాధుని వృత్తాంతం

ధర్మవ్యాధుడు " మహర్షీ! నేను సర్వజ్ఞుడిని కావడానికి మూలమైన ధర్మం నీకు తెలుపుతాను " అన్నాడు. అతనిని గృహాంతర్భాగానికి తీసుకు వెళ్ళాడు. అక్కడ సుఖాశీనిలై ఉన్న తల్లి తండ్రులకు నమస్కరించి కుశలం అడిగాడు. వారు " కుమారా! నీవంటి కొడుకు ఉండగా మాక్షేమమునకు లోటు ఏమి? నీ ధర్మం నీకు తోడుగా ఉండి ఆయురారోగ్యాలు ప్రసాదిస్తాయి. నీ వలన మన వంశం పవిత్రమైనది. నీవు మనుష్య జన్మ ఎత్తిన దేవతామూర్తివి. త్రికరణ శుద్ధిగా తల్లితండ్రులను సేవించే నీవు పరశురాముని కన్నా గొప్పవాడివి " అన్నారు. అప్పుడు ధర్మవ్యాధుడు కౌశికుని తల్లి తండ్రులకు పరిచయం చేయగా వారు కౌశికుని కుశలం అడిగారు.

ధర్మవ్యాధుడు కౌశికునితో " వీరు నా జననీ జనకులు వీరిని సేవించి నేను ఇంత జ్ఞానం సంపాదించాను. నేను ఇతర దేవుళ్ళను ఎరుగను తల్లితండ్రులే నా దైవాలు. నేను వీరికి పండ్లు, ఆహారం, వస్త్రములు ఇచ్చి వీరిని సేవిస్తుంటాను. నా భార్యా బిడ్డలు వీరికి సేవ చేస్తుంటారు. యజ్ఞాలు, క్రతువులూ, వేదాలూ అన్నీ వీరే అని భావిస్తాను. తల్లి, తండ్రి, గురువు, అగ్ని, ఆత్మ ఈ అయిదిటిని ఎవరు పూజిస్తారో వారే మహాత్ములు. అయ్యా! పతివ్రత పంపగా ధ్మసూక్ష్మం తెలుసుకోవడానికి నా దగ్గరకు వచ్చారు. ఆమె అనుగ్రహంతో నేను నీకు చెప్పగలిగాను. నీ వంటే నాకు అప్రియంగా ఉంది. అందుకు కారణం నీవు నీ తల్లి తండ్రుల అనుమతి లేకుండా వేదాధ్యయనానికి వెళ్ళి వారిని వ్యాకులతకు గురి చేసావు. వారి పట్ల కృరంగా ప్రవర్తించావు. నీవు వేదజ్ఞానం సంపాదించినా నీ తల్లి తండ్రులను బాధించినందుకు నాకు నీ ఎడల అప్రియం కలిగినది. నీ తల్లితండ్రులు నీ కొరకు రోదించి గుడ్డి వాళ్ళు అయ్యారు. ఆ సంగతి నీకు తెలుసా? ఇకనైనా వారి వద్దకు వెళ్ళి వారి శోకమును చల్లార్చు. నీ జ్ఞానం పుణ్యం తల్లి తండ్రులను బాధించడం వలన నిష్ఫలం ఔతాయి. నేను చెప్పినది విని వారిని సేవించి తరించు " అని ధర్మవ్యాధుడు చెప్పాడు.

కౌశికుడు " మహాత్మా! నీవు చెప్పినట్లే వెళ్ళి నా తల్లితండ్రులను సేవించుకుంటాను. నేను చేసిన పాపం నుండి నీ బోధనలతో విముక్తుడని అయ్యాను. నా భాగ్యవశమున నీ పరిచయ భాగ్యం కలిగినది. నా మనసు ఆహ్లాదం అయింది. నీవు నాకు దైవ సమానుడవు. నీ వలె ధర్మమార్గాన సంచేరించే వాడు అరుదు. వేలకొలది మానవులలో ఏ ఒక్కరో నీ వంటి వాడు ఉంటాడు. నేను నిన్ను శూద్రునిగా తచడంలేదు. భూత, భవిష్యత్తు, వర్తమానాలను ఎరిగిన నీవు ఏలా ఈ శూద్ర జన్మను ఎత్తావో చెప్పు " అన్నాడు.

### *ధర్మవ్యాధుని పూర్వ జన్మ వృత్తాంతం*

అయ్యా మీరడిగినది చెప్పడం నాధర్మం. నేను పూర్వజన్మలో బ్రాహ్మణుడను. వేదవేదాంగాలు చదువుకున్నాను. నాకు ఒక రాజకుమారునితో మైత్రి కలిగిన కారణంగా విలువిద్య కూడా నేర్చుకున్నాను.

ఒకరోజు నేను రాజకుమారునితో వేటకు వెళ్ళి అనేక మృగములను చంపాను. నే విడిచిన ఒక బాణం పొదల మాటున గడ్డిచాటున ఉన్న మునీశ్వరునికి తగిలింది. నేను మునీశ్వరుని వద్దకు వెళ్ళి బాధతో నేలమీద దొర్లుతున్న ఆయనతో అనునయ వాక్యాలు పలికాను. ఆయన బ్రాహ్మణుడుగా పుట్టి శూద్రునిలా మృగములను చంపావు కనుక మృగములను చంపు వ్యాధుడిగా జన్మించు " అని శపించాడు.
ఎరుగక తప్పు చేసిన నన్ను మన్నించి శాపవిమోచనం కలిగించమని ఆయనను వేడుకున్నాను. ఆ ముని కరుణించి " నా శాపానికి తిరుగు లేదు వ్యాధుడిగా జన్మించినా నీకు ధర్మసూక్ష్మములు తెలియగలవు. నీవు తల్లితండ్రులను సేవించినంత కాలం పూర్వ జన్మ స్ఫురణ ఉంటుంది. సత్కర్మాచరణము వలన నీవు తిరిగి బ్రాహ్మణ జన్మ పొందగలవు " అని పలికాడు. నేను ఆ ముని శరీరం నుండి బాణం బయటకు తీసి ఆయనను ఆశ్రమానికి చేర్చి గాయానికి మందు వేసి బ్రతికించాను. కానీ నాకు ఈ వ్యాధుని జన్మ తప్పలేదు " అన్నాడు.

*కౌశికుడు ధర్మవ్యాధుని అనునయించుట*

కౌశికుడు ధర్మవ్యాధునితో " అయ్యా! నీవు వ్యాధుని జన్మ ఎత్తిననూ బ్రాహ్మణుని వలె ప్రవర్తిస్తున్నావు. నీవు నిజంగా బ్రాహ్మణుడివే. ఎందుకనగా పుట్టుకతో బ్రాహ్మణుడైనా శుద్రుని వలె ప్రవర్తించిన అతడు శూద్రుని కంటే నీచుడు ఔతాడు. జన్మతః శూద్రుడైనా సత్యమూ, శౌచమూ, ధర్మము అవలంబించిన అతడు సద్బ్రాహ్మణునితో సమానమని పెద్దలు చెప్పారు కదా! నీ కర్మల వలన శుద్రుడిగా జన్మించినందుకు బాధపడ వలదు. మనం చేసే కర్మల వలన సుఖదుఃఖాలు ఏర్పడతాయి ప్రాజ్ఞులు రెండింటిని సమానంగా చూస్తారు. సత్కర్మలచే పాపాన్ని పోగొట్టుకుంటారు. మూఢులు అప్రియానికి కలత చెంది, ప్రియములు జరిగినప్పుడు ఆనందిస్తారు. అందువలన హృదయతాపం హెచ్చుతుందే కాని తగ్గదు. ధీరులు రెండింటినీ సమ దృష్టితో చూస్తారు. జరిగిన దానికి జరగబోవుదానికి దుఃఖించక అన్నిటినీ సమదృష్టితో చూడటం ప్రాజ్ఞుల ధర్మం. దుఃఖం వలన విచక్షణ కోల్పోతారు. కనుక అన్నింటినీ సమదృష్టితో చూసి శుభములు పొంది ఆనందంగా ఉండుము. అన్ని భూతములందు సమత్వము కలిగి ధీరుడవై ఉండుము నీకు మేలు జరుగుతుంది " అని అనునయ వాక్యాలు చెప్పాడు.

ధర్మవ్యాధుడు " మహానుభావా! తమరు చెప్పినట్లే నేను దుఃఖమును వదిలినాను. నాకు మేలు జరుగుతుందని ఆశిస్తున్నాను " అన్నాడు. కౌశికుడు " మహాత్మా! నీవు పుణ్యమూర్తివి. నీ దర్శనంతో నాకు ఎన్నో ధర్మాలు తెలిసాయి నా జన్మ ధన్యం అయింది. ఇక నాకు శలవు ప్రసాదించండి " అని అడిగాడు. ఆ తరువాత కౌశికుడు తన తల్లితండ్రులను చేరుకుని వారిని సేవించి తరించాడు. కనుక ధర్మరాజా ! నీవు అడిగినట్లు పతివ్రతా ధర్మము, మాతాపితల శుశ్రూష, హీనకులములో పుట్టినా ఎలా ధర్మాత్ముడు కాగలడో వివరించాను కదా " అన్నాడు మార్కండేయ మహర్షి.

# ధ్రువుడు

స్వాయంభువ మనువుకి ప్రియవతుడు, ఉత్తానపాదుడు అనే ఇద్దరు కుమారులు ఉన్నారు. వారిలో ఉత్తానపాదుడు ప్రముఖుడు. ఉత్తానపాదుడికి సునీతి, సురుచి అనే ఇద్దరు భార్యల వలన ధ్రువుడు (సునీతి) ఉత్తముడు (సురుచి) అనే ఇద్దరు కుమారులు కలిగారు. కాలప్రభావం వలన ఉత్తానపాదుడికి సునీతి కంటే సురుచి అంటే ప్రేమ, అనురాగం ఎక్కువగా ఉండేవి. ఒకరోజు సురుచి కుమారుడైన ఉత్తముడు తండ్రి తొడపై కూర్చొని ఉండగా దానిని ధ్రువుడు చూసి తాను తండ్రి తొడ ఎక్కబోతుండగా సురుచి చూసి వెర్రి నవ్వు నవ్వి నీకు తండ్రి తొడ పై ఎక్కే అధృష్టం లేదు, అదే కనుక ఉన్నట్లయితే నువ్వు నా సవతి కుమారుడిగా పుట్టి ఉండేవాడివి కాదు అని అవహేళన చేస్తుంది. నీకా అధృష్టం కలగాలంటే శ్రీహరిని ప్రార్థించమని చెబుతుంది. ఆ పరుష భాషణానికి చింతాక్రాంతుడై ధ్రువుడు తన తల్లి సునీతి వద్దకు వెళ్ళి జరిగిన విషయం చెబుతాడు. అప్పుడు సునీతి ధ్రువుడితో నాయనా కాలప్రభావం వలన నీ తండ్రి తనను దాసీ కంటే తక్కువగా చూస్తున్నాడని, కష్టం కలిగించే పలుకులైన సవతి సరైన విషయం చెప్పిందని, శ్రీహరి పాదధ్యానము వలన జరగనివి ఉండవని స్వాయంభువ మనువు శ్రీహరిని ధ్యానించి ఉత్తమ గతి పొందాడని చెబుతుంది. అప్పుడు ధ్రువుడు శ్రీహరిని ప్రసన్నం చేసుకోవడానికి రాజధాని నుండి అడవికి బయలుదేరాడు.

అప్పుడు మార్గమధ్యములో నారదుడు కనిపించి ఎక్కడికి వెళ్ళుతున్నావు అని అడుగగా ధ్రువుడు అప్పటి వరకు జరిగిన వృత్తాంతం తన సవతి తల్లి చేత పొందిన అవమానం చెబుతాడు. నారదుడు ధ్రువుడిని ఓదార్చి రాజధాని నగరం పంపడానికి ప్రయత్నిస్తాడు. కాని ధ్రువుడి పట్టుదలకు మెచ్చి యమునా నది తీరములో ఉన్న మధువనంలో ధర్భాసీనుడపై ప్రాణాయామ నిష్ఠతో శ్రీ మహావిష్ణువును ఆరాధించమని **ఓం నమో భగవతే వాసుదేవాయ** అనే నారాయణ మంత్రము ఉపదేశిస్తాడు. ధ్రువుడు యమునానదిలో త్రికరణ శుద్ధిగా స్నానము చేసి దర్భాసీనుడై నారాయణు గురించి తపస్సు చేస్తాడు. ముందు మూడు రోజులకు ఒకమారు వెలగ పండు లేదా రేగి పండు తినేవాడు తరువాత ఆరు రోజులకు ఒకమారు పండి రాలిన ఆకులు తింటు తపస్సు చేశాడు. ఆ తరువాత మూడు నెలలకు తొమ్మిది రోజులకు ఒకమారు మంచి నీరు త్రాగి తపస్సు చేశాడు. ఆ తరువాత 12 రోజులకు ఒకమారు గాలి పీల్చి తపస్సు చేశాడు. మరికొన్ని రోజులకు గాలి కూడా పీల్చకుండా తపస్సు చేస్తూండగా సమస్త బ్రహ్మాండంలో అల్లకల్లోలం సృష్టించబడి దేవతలు నారాయణుడి వద్దకు వెళ్ళి విషయం విన్నవిస్తారు. అప్పుడు నారాయణుడు ధ్రువుడు తన గురించి తపస్సు చేస్తున్నాడని, వాని వలన ఈ ఉపద్రవం వస్తున్నదని చెప్పి వానికి ప్రత్యక్షం అయ్యి దీక్ష విరమింప జేస్తానని చెబుతాడు.

ధ్రువునికి వరమిస్తున్న మహా విష్ణువు

నారాయణుడు ధ్రువుడికి శంఖ చక్రాలతో ప్రత్యక్షమై ధ్రువుడి శిరస్సు నిమిరగా ధ్రువుడు 12 శ్లోకాలతో నారాయణుడిని స్తుతిస్తాడు. దానికి నారాయణుడు ప్రీతి చెంది అంతరిక్షంలో సప్తఋషులు, నిఖిల తారాగణాలు, సూర్యచంద్రులు నిరంతరం ప్రదక్షిణం చేసే ధ్రువక్షితి అనే స్థానం కలిపిస్తున్నానని చెప్పి, ఆ ధ్రువక్షితికి చేరే ముందు కొన్ని రోజులు రాజ్యపరిపాలన చేయమంటాడు. ఆ విధంగా నారాయణుడిని ప్రసన్నం చేసుకొని ఆశీర్వాదం పొందిన ధ్రువుడి తిరిగి రాజధాని చేరుకొంటాడు. రాజధాని చేరుకొనిన ధ్రువుడిని చూసి తండ్రి ఉత్తానపాదుడు సంతోషం పొంది, రాజ్యానికి పట్టాభిషేకం చేసి వానప్రస్థాశ్రమమునకు వెళ్లాడు. శింశుమార ప్రజాపతి కుమార్తె అయిన భ్రమి అనే గుణవతిని వివాహం చేసుకొని కల్ప వస్తర అనే కుమారులను సంతానంగా పొందుతాడు. అనంతరం వాయివు కుమార్తె అయిన ఇలా అనే కన్యకని వివాహం చేసుకొని ఆమె వలన కుమారుడిని, కుమార్తెని పొందుతాడు.

## కాకి హంస కథ

ఒక దీవిలో ధర్మవర్తనుడైన ఒక వైశ్యుడున్నాడు. అతడు యజ్ఞ యాగాదులు చేసిన సత్కర్ముడు. కరుణా మూర్తి, దాన శీలుడు, శాంతి వంతుడు ఉత్తముడు. అతడు ధనధాన్యములతో శోభిల్లుతున్నాడు. అతడికి అనేక మంది సంతానము ఉన్నారు. వారి ఇంటికి ఒక కాకి వచ్చింది. అతడి కుమారులు ఆ కాకికి తాము తినగా మిగిలిన అన్నము పెట్టి పెంచసాగారు. వారు పెట్టిన ఆహారము తిని బలిసిన ఆ కాకి మిగిలిన పక్షులను నిర్లక్ష్యము చేయసాగింది. కొంత కాలానికి ఆ దీవికి కొన్ని హంసలు వచ్చాయి. అవి చాలా పెద్దవి. వైశ్యకుమారులు కాకిని చూసి " ఓ కాకీ ! ఆ హంసలు చూడు ఆకాశంలో ఎంత అందంగా విహరిస్తున్నాయో. నీవు కూడా అలా విహరించి వాటిని ఓడించాలి " అన్నారు. మూర్ఖులైన వారి మాటలు విని ఆ కాకి హంసలను " నాతో సమానంగా ఎగురగల వారు మీలో ఎవరైనా ఉన్నారా ! " అన్నది. ఆ హంసలు " ఓ కాకి ! మేము మానసరోవరంలో విహరించే హంసలము. మాకు ఎంత దూరం ఎగిరినా అలుపుండదు. నీవేమో మాలో బలవంతులెవరని అడుగు తున్నావు. అసలు కాకులు ఎక్కడైనా హంసలతో సమానంగా ఎగురగలవా " అన్నాయి. కాకి " నేను నూటొక్క రీతుల ఎగురగలను. శతయోజనముల దూరము పోగలను. భూమి నుండి నేరుగా ఆకాశంలోకి ఎగిరి భూమి మీదకు రాగలను. నేను ఎలాంటి హంసనైనా ఓడించగలను " అన్నది. వాటిలో ఒక హంస ముందుకు వచ్చి " నీవు చిత్ర విచిత్ర రీతుల ఎగురగలవా ! అయితే నాతో సమానంగా ఎగురు " అన్నది. అక్కడ ఉన్న మిగిలిన కాకులు వద్దు నీవు హంసతో సమానంగా ఎగుర లేవు " అన్నా వినక ఆ కాకి హంసతో పోటీ పడింది. హంస మెల్లగా ముందుకు పోసాగింది. కాకి వేగంగా ముందుకు వెళ్ళి హంసను దాటి ముందుకు వెళ్ళి తిరిగి హంస వద్దకు వచ్చి " నీవు ఇంకా ఇక్కడే ఉన్నావా " అని చెప్పి

ముందుకు సాగింది. ఇది చూసిన కాకులు హంసను గేలి చేసాయి. కొంత సమయానికి కాకికి ఆయాసం వచ్చింది. కాని హంస అలుపెరుగక ముందుకు సాగింది. కాకి హంసతో పోటీ పడ లేక వెనుకబడి " అయ్యో ! అనవసరంగా హంసతో పోటీ పడ్డానే ఎక్కడ దిగుదామన్నా నేల కానరాలేదు. కింద పడ్డానంటే జలచరాలు తినేస్తాయి " అని దిగులుగా ఎగర సాగింది. ఆ కాకిని చూసిన హంస ఇది ఏరకమైన విన్యాసము? నా కంటే వెనుక బడ్డావు ఎందుకు అన్నది. ఎగరడానికి బలం చాలక అంతకంతకు కిందకు పోతూ ఆ కాకి " వైశ్యకుమారులు పెట్టిన ఎంగిలి మెతుకులు తిని కొవ్వెక్కి నాకంటే బల వంతులు లేరని గర్వించాను. గరుత్మంతుని కూడా గెలువగలనని తలిచాను. ఇప్పుడు నా బలమేమిటో తెలిసింది. దయ చేసి నన్ను తీసుకు వెళ్ళి మిగిలిన కాకులతో చేర్చు " అని వేడుకుంది. హంస నీటిలో మునుగబోతున్న కాకిని తన కాళ్ళతో పట్టుకుని ఒడ్డుకు చేర్చింది. " ఇటువంటి తెలివి తక్కువ పని ఇక ఎప్పుడూ చేయకు " అని మిగిలిన కాకులు మందలించాయి .